
కథ



# మాస్టర్ సహాజ్... పెద్దబాలశిక్ష

సూరేపల్లి విజయ

''కనబడుట లేదు... మిస్సింగ్.. పతానై.. వై?'' ఇన్‌స్పెక్టర్ ఫేస్‌ని క్వశ్చన్ మార్క్‌గా పెట్టి ప్రశ్నించాడు దివాకరాన్ని కొరకొరా చూస్తూ.

''వై? అంటే నేనేం చెప్పను... అయినా మా అబ్బాయి కనిపించక నేనేడుస్తుంటే మీ క్వశ్చన్లేమిటి?'' దివాకరం పళ్ళు పటపట కొరికి అన్నాడు.

''మీ అబ్బాయి రోడ్డు నెంబర్ త్రీలో కనిపించాడని ఒకరు.. అమీర్‌పేటలో ట్రాఫిక్‌జామ్‌తో ఆడుకుంటున్నాడని మరొకరు, బేగంపేటలో బేబీస్ డే ఔట్‌లా కనిపించాడని ఇంకొకరు, ప్యారడైజ్‌లో సిసింద్రీలా చూశామని మరొకరు.. ఇలా ఎవరెవరో ఫోన్లు చేస్తూనే వున్నారు. పోలీసులంతా కాన్‌సెంట్రేషన్‌గా వెతుకుతూనే వున్నారు. జస్ట్ మిస్సవుతు న్నాడు.

''ఏంటీ... వేరుశనక్కాయలు తింటున్నారా?'' పళ్ళు పటపటని అపార్థం చేసుకొని అడిగాడు ఇన్‌స్పెక్టర్. వెంటనే దివాకరం భార్య దీప ఇన్‌స్పెక్టర్ వైపు సీరియస్‌గా చూసింది.

''స్సరేస్సరేగ్గానీ... ఇంతకీ మీ అబ్బాయి ఎప్పటి నుంచి కనిపించడం లేదు?'' అడిగాడు ఇన్‌స్పెక్టర్ చెవిలో గుబిలిని అగ్గిపుల్లతో తీసుకుంటూ. ఆ దృశ్యం చూసిన దీప ''ఛీ... యాక్'' అంటే, దివాకరం ''ఛీ... యాక్..'' అన్నాడు.

ఇన్‌స్పెక్టర్ తన గుబిలి ప్రోగ్రామ్ ఆపి... గంభీరంగా మొహంపెట్టి ''చెప్పండి... మీ అబ్బాయి ఎప్పట్నుంచి కనిపించడం లేదు?'' అడిగాడు.

''ఇవ్వాళ ఉదయం ఎనిమిది గంటల అయిదు నిమిషాల నుంచి...'' దివాకరం చెప్పాడు.

''లవ్ ఎఫయిరేమో.. కనుక్కున్నారా? ఐ మీన్ మీ అబ్బాయికి అమ్మాయిలతో 'ఘునక్ ఘునక్ పాయల్ బాజై'... లాంటిదేమైనా..?''

''ఇ..న్స్..పె..క్ట..ర్..'' ఒక్కో అక్షరాన్ని అరమీటర్ సాగదీస్తూ, గొంతును యిరగదీసి అరిచాడు.

వెంటనే ఇన్‌స్పెక్టర్ వీపు చరుచుకున్నాడు. టైప్ రైటర్‌మీద తలపెట్టి నిద్రపోతున్న రైటర్ ఉలిక్కిపడి లేచి సెల్యూట్ చేశాడు.

''అదేమిటయ్యా.... అంత సౌండిచ్చావ్... మా ఆవిడ కూడా ఇంత గట్టిగా అరిచి చావలేదు... ఇప్పుడు నేనేమన్నానని?''

''మా వాడికి లవ్ ఎఫయిరా? మూడున్నరేళ్ళ నా కొడుక్కి లవ్ ఎఫయిరా? హవ్వ... హవ్వవ్వ.. హవ్వవ్వవ్వ..'' అన్నాడు దివాకరం.

''నేనూ హవ్వ హవ్వవ్వ హవ్వవ్వ'' అంది దీప.

ఇన్‌స్పెక్టర్ నాలిక్కరుచుకున్నాడు. వెంటనే దాన్ని కవర్ చేసుకుంటూ ''మీ వాడికి శత్రువులెవరైనా వున్నారా?'' అనడిగాడు.

''వున్నారు'' చెప్పాడు దివాకరం.

''ఎవరు?'' అడిగాడు ఇన్‌స్పెక్టర్.

''జార్జిబుష్.. ముషారఫ్.. బిన్‌లాడెన్'' దివాకరం చెప్పాడు.

''వ్వా..ట్..ట్..ట్''

''యస్. వాళ్ళే మావాడికి పరమ శత్రువులు'' కచ్చగా చెప్పాడు.

తన మిస్టేక్ ఏమిటో... స్టిక్‌తో మోకాలి మీద కొట్టుకున్నాక తెలిసింది ఇన్‌స్పెక్టర్‌కి.

***

''మరి మీవాడు ఎందుకు కనిపించకుండా పోయినట్టు?'' ఇన్‌స్పెక్టర్ తెలుగు డైలీ సీరియల్స్‌లో స్వగతంగా మాట్లాడుకునే పాత్రల్లా గొణుక్కున్నాడు.

''అదే అర్థంగాక, బట్టతల గోక్కుని నేను, రేగుపళ్ళ వడియాలు తింటూ మా ఆవిడ బుర్ర బద్దలు కొట్టుకుంటున్నాం'' దివాకరం అన్నాడు.

''బాగా ట్రై చేయండి. మీకేమైనా ఐడియా వస్తే నాకు చెప్పండి'' ఇన్‌స్పెక్టర్ అన్నాడు.

''ముందు మీరు మా వాడిని వెతికి పట్టుకుంటారా? టవర్ ఎక్కమంటారా?'' దివాకరం, దీప కోరస్‌గా అన్నారు.

టవర్ అన్న మాట వినగానే ఫీవర్ వచ్చినట్టు వణికిపోయాడు ఇన్‌స్పెక్టర్. ప్రపంచానికి చికున్ గున్యా, డెంగ్యూ హారర్‌లు అయితే, పోలీసులకు ఈమధ్య టవర్ అన్న మాట వినిపిస్తే టెర్రర్ అన్నట్టుంది.

వెంటనే దివాకరం రెండు చేతులు పట్టుకున్నాడు.

''బ్బాబ్బాబ్బాబ్బాబు... అంత పనియ్యకు... ఈమధ్య టవర్ల దగ్గర డ్యూటీ చేయలేక, మా పెళ్ళాలతో సంసారాలు చేయలేక లాక్కోలేక, పీక్కోలేక, లాక్కుని పీక్కోలేక ఛస్తున్నాం..'' భలే ప్రాసలు కుదిరాయే అని చంకలు గుద్దుకుంటూ అన్నాడు ఇన్‌స్పెక్టర్.

''అయితే మా బాబును మీరు ఎంత లేదన్నా ఓ అయిదారు రోజుల్లో వెతికిపెట్టాలి'' దీప అంది.

''అయిదారురోజుల్లోనా? ఏం? వెంటనే వద్దా?'' ఇన్‌స్పెక్టర్ అడిగాడు.

వెంటనే దీప నీళ్ళు... దివాకర్ చూయింగ్ గమ్ నమిలారు.

''అదేం లేదు ఇన్‌స్పెక్టర్.. ఈలోగా షాపింగ్ చేసుకోవచ్చని'' దీప చెప్పింది.

ఇన్‌స్పెక్టర్ కంప్లెయింట్ తీసుకుని, బుర్ర గోక్కుని గంభీరంగా మొహం పెట్టి ''ఐ విల్ ట్రయ్ మై లెవెల్ బెస్ట్.. ఆల్ ద బెస్ట్'' మళ్ళీ ప్రాసకోసం పాకులాడుతూ చెప్పాడు.

***

''ఒరేయ్ అటు చూడరా... బేబీస్ డే ఔట్.. రా'' డౌట్‌గా అన్నాడొక శాల్తీ.

అది రోడ్డు నెంబర్ త్రీ... స్ట్రీట్ నెంబర్ సిక్స్. మూడున్నరేళ్ళ ఓ అబ్బాయి బుడిబుడి అడుగులతో నడుస్తున్నాడు.

''కాదురా... తెలుగు సిసింద్రీరా... నాగార్జునకు ఫోన్ చేద్దామా'' మరో శాల్తీ అన్నాడు. ఇంకో అయిదారు శాల్తీలు చూస్తుండగానే ఆ మూడున్నరేళ్ళ శాల్తీ జంకూ ప్లస్ బొంకూ లేకుండా రోడ్డు క్రాస్ చేస్తున్నాడు.

అదంతా నోటిని సెవెంటీ యంయం స్క్రీన్‌లా వెళ్ళబెట్టి చూస్తున్న ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ కర్తవ్యం గుర్తొచ్చి, ఆ బాబు దగ్గరికి పరుగెత్తాడు. ఆ పిల్లాడి మెడలో ఓ టాగ్‌లైన్. 'హలో... అంకుల్/ ఆంటీ అయామ్ మాస్టర్ సహజ్.. ఏజ్ త్రీ అండ్ అఫియర్స్. నేను మీకు కనిపిస్తే మా గ్రాండ్‌మాకు లేదా మా పేరెంట్స్‌కు ఇన్‌ఫామ్ చేయండి'' అంటూ కింద హైదరాబాద్ నెంబర్, యు.కె. నెంబర్, ఐఎస్‌డి కోడ్‌తో సహా వున్నాయి.

ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆ బుడతడ్ని పట్టుకునేలోగా చేపపిల్లలా మిస్సయిపోయాడు.

***

ట్రింగ్.. ట్రింగ్... ట్రింగ్..

''మీ అబ్బాయి రోడ్డు నెంబర్ త్రీలో కనిపించాడని ఒకరు.. అమీర్‌పేటలో ట్రాఫిక్‌జామ్‌తో ఆడుకుంటున్నాడని మరొకరు, బేగంపేటలో బేబీస్ డే ఔట్‌లా కనిపించాడని ఇంకొకరు, ప్యారడైజ్‌లో సిసింద్రీలా చూశామని మరొకరు.. ఇలా ఎవరెవరో ఫోన్లు చేస్తూనే వున్నారు. పోలీసులంతా కాన్‌సెంట్రేషన్‌గా వెతుకుతూనే వున్నారు. జస్ట్ మిస్సవుతున్నాడు.

***

పాలవ్యాను వచ్చి పక్కనే ఆగింది. కుర్రాళ్ళు పాల ట్రేలు తీసుకువచ్చి పక్కనే పెట్టారు. మూడున్నరేళ్ళ మాస్టర్ సహజ్ పాల ట్రేలో పాల ప్యాకెట్ ఒకటి అందుకుని, ట్వంటీ ఫస్ట్ సెంచరీ బుల్లి కృష్ణుడిలా పాల ప్యాకెట్‌ని నమిలి, దానికో రంధ్రం చేసి పాలు తాగుతూనే వున్నాడు. అప్పటికే ఫ్లాష్ న్యూస్‌లకు, తాజా కబుర్లకు స్కిన్ వాచి వున్న టీవీ ఛానెల్స్ మాస్టర్ సహజ్ కోసం కెమెరాలు భుజమ్మీద వేసుకుని, నిద్రాహారాలు మాని వెతుకుతూనే వున్నారు. వాళ్ళ వెనుకే అవసరమైతే లైవ్ యిచ్చేలా మూడు వ్యాన్లు.

***

''మీ అబ్బాయి ఎందుకు ఇల్లు విడిచి వెళ్ళిపోయాడో చెప్పగలరా?'' ఓ టీవీ ఛానెల్ వాళ్ళు మైకును నోట్లో గుచ్చి అడిగారు.

''మీ అబ్బాయికి, మీకూ మనస్పర్థలు ఏమైనా వున్నాయా?'' ఓ ప్రెస్ శాల్తీ పెన్ను గుచ్చి అడిగాడు.

అన్నిటికీ ఓపిగ్గా సమాధానం చెప్పి, తన బిడ్డను తెచ్చిఇచ్చినా ... సమాచారం పక్కాగా అందించినా... ఇండియన్ కరెన్సీలో గానీ, యు.కె. కరెన్సీలోగాని బహుమతి వుంటుందని అనౌన్స్ చేశారు మిస్టర్ దివాకరం, మిసెస్ దివాకరం.

***

యు.కె. టైప్‌లో బర్గర్‌లకోసం వెళ్ళాడేమోనని పిజ్జా హౌస్‌లు వెతికారు. ఇండియా టైప్‌లో ఇడ్లీ కోసం వెళ్ళాడేమోనని హోటల్స్ వెతికారు. గర్ల్‌ఫ్రెండ్ కోసం వెళ్ళే వయసు కాదు... ఎక్కడికి వెళ్ళి వుండొచ్చు. ఇదేమిటబ్బా... అంటూ ఆలోచిస్తూ.. చించుతూనే వున్నారు.

పోలీసులు ముందుజాగ్రత్త చర్యగా టవర్ల దగ్గర కాపలా వున్నారు. కిడ్నాపర్లు మాస్టర్ సహజ్ దొరికితే కిడ్నాప్ చేసి, బోల్డు డబ్బు డిమాండ్ చేయొచ్చని వెతుకుతూనే వున్నారు. కొందరు అత్యుత్సాహపు ప్రొడ్యూసర్లు దీన్ని వెంటనే సింగిల్ షెడ్యూల్‌లో పూర్తిచేసి జనంమీదికి వెళ్ళే హాట్‌హాట్‌గా వుంటుందని తహతహలాడుతున్నారు.

***

మాస్టర్ సహజ్ ఓ కాన్వెంట్ ముందు ఆగాడు. వీపుమీద కూలీలు బస్తాలు మోసినట్టు, పుస్తకాలు మోసుకువెళ్తోన్న తోటి బుల్లిబాబుల వంక చూశాడు.

సాయంత్రాలు ఇంట్లో కూచుని చేతులు నొప్పెట్టే వరకు హోమ్‌వర్క్ చేసుకుంటున్న పిల్లల్ని చూశాడు. చివరకు ఓ పాఠశాల ముందు ఆగాడు. అదో మండువా లోగిలి. ప్రైవేట్ పాఠశాల. మాస్టరు చక్కగా పంచె కట్టుకున్నాడు. నల్లబోర్డు మీద తెల్లటి తెలుగు అక్షరాలు. అ... అమ్మ.. ఆ... ఆవు. ''సరస్వతీ నమస్తుభ్యమ్...'' అంటూ పిల్లలు బుద్ధిగా ప్రార్థన

చేస్తున్నారు. పలక, బలపం... పెద్దబాలశిక్ష అంతే... నో పనిష్మెంట్. ఆడుతూ పాడుతూ చదువుకుంటున్నారు. మాస్టారూ కొందరికైతే ఒళ్ళో కూచోబెట్టుకుని చదువు చెబుతున్నాడు. అంతే మాస్టర్ సహజ్... మాస్టారి ఒళ్ళోకి చేరిపోయాడు. ఆ మాస్టారు తెలుగు అందంతో, యు.కె. బొద్దుతో ముద్దుగా వున్న మాస్టర్ సహజ్‌ని ముద్దుచేశాడు. ట్యాగ్‌లైన్ చూసి... ఫోన్ చేశాడు.

***

సైకాలజిస్టులు, సైకియాట్రిస్ట్‌లు బుర్రలు బద్దలు చేసుకోకుండానే ఆలోచించారు. అప్పటికే మాస్టర్ సహజ్ ఇష్యూ బిబిసి వరకూ వెళ్ళింది. మాస్టర్ సహజ్ చెప్పాపెట్టకుండా ఎందుకు ఇల్లు వదిలాడో తెలుసుకోవడానికి డిటెక్టివ్‌లు రంగంలోకి దిగారు. బుష్‌కైతే ఇది బిన్‌లాడెన్ పని కాదుకదా అని అనుమానం వచ్చింది.

మాస్టర్ సహజ్‌ని హిప్నటైజ్ చేస్తే హాయిగా నిద్రపోతూ, నిద్రలో పెద్దబాలశిక్ష... పెద్దబాలశిక్ష.. పెద్దబాలశిక్ష.. అని మూడుసార్లు పలకరించాడు.

***

చిన్నపిల్లల మానసిక శాస్త్రవేత్త దివాకరం వంక గంభీరంగా చూస్తూ ''మీవాడు నిద్రలో వున్నప్పుడు కానీ, మీ ఆవిడ కడుపులో వున్నప్పుడు కానీ, మీరు మీ వాడి గురించి ఏమైనా మాట్లాడుకున్నారా'' అనడిగాడు.

ఓసారి బుర్ర గోక్కుని, మరోసారి దురదెట్టి వీపు గోక్కుని చెప్పాడు దివాకరం గుర్తుచేసుకుని.

''మా ఆవిడ కడుపుతో వున్నప్పుడు మా వాడి ఫ్యూచర్ ప్లాన్ చేశాం. ఇండియాలో మాంచి కాన్వెంట్‌లో చేర్పించాలని... అంతేకాదు మా పెళ్ళి కానుకగా మావాడి సీటుకోసం ఓ కాన్వెంట్‌కు ఇంటర్వ్యూకు కూడా వెళ్ళాం. వాడి సీటుకోసం ఓ లక్షన్నర అడ్వాన్స్ కూడా కట్టాం.''

''అదీ సంగతి'' అన్నాడతను.

''ఏదీ సంగతి.... అయినా దానికీ, దీనికీ ఏమిటి లింకు?''

''ఉంది... అంతకుముందు మీకో విషయం చెప్పాలి. తల్లి గర్భంలోనే అభిమన్యుడు పద్మవ్యూహం గురించి విన్నాడు. ఆ విషయం తెలుసా?'' అడిగాడు.

''ఓహ్.. వీరాభిమన్యు సినిమాలో చూశాం'' చెప్పింది దీప.

''రైట్... అలాగే మీవాడు గర్భంలో వున్నప్పుడు మీరు మీవాడిని కాన్వెంట్‌లో చేర్పించాలని డిస్కస్ చేసుకున్నారు. ఇంటర్వ్యూకి వెళ్ళారు కదా...''

''అవును''

''అవన్నీ మీవాడు విన్నాడు. మీవాడికి ఐక్యూ క్వింటాళ్ళకొద్దీ వుంది. కాన్వెంట్‌లో చేరితే, వాళ్ళెలా మిక్సీలో వేసి రుబ్బుతారో, ఎలా హోమ్‌వర్క్ పేరుతో హింసిస్తారో... ఎలా వాడి బాల్యాన్ని మిస్ చేస్తారో తెలుసుకున్నాడు. మీరు వాడిని కాన్వెంట్‌లో ఎటూ చేర్పిస్తారని భయపడి ఇల్లొదిలి పారిపోయాడు... కాదు.. కాదు.. మాంచి స్కూల్‌లో వాడే జాయినైపోయాడు. పలక.. బలపం... అమ్మా.. ఆవు.. పెద్దబాలశిక్ష... గురువుల వాత్సల్యపూరిత శిక్షణ.. కావాలి కానీ 'శిక్ష కాదు. అదీ మ్యాటర్''. వెంటనే దివాకరం, దీప కళ్ళల్లో వాటర్ వచ్చాయి. లైవ్‌లో చూసిన టీవీ ప్రేక్షకులకు బోల్డు ఫీలింగ్స్ వచ్చాయి. తమ సుపుత్రుడు తమ కళ్ళు తెరిపించాడని దివాకరం దంపతులు తెగ హేపీ ఫీలయ్యారు.

బోల్డుమంది పేరెంట్స్ ఆలోచనలో పడ్డారు. తమ పిల్లలకు బండెడు పుస్తకాలు అవసరమా... లారీడు హోమ్‌వర్క్ అవసరమా? ఓ పలకా.. బలపం సరిపోవా? ఓ చేత వెన్నముద్ద చెంగల్వపూదండ ... సరిపోదా?

***

మన సంస్కృతిని ప్రతిబింబించే ఓ పాఠశాల... తల్లిదండ్రుల తర్వాత గౌరవించదగిన మాస్టారు... పొద్దున్నే ప్రార్థన... ఆ తర్వాత గురువు ఒడిలోనే బోధన... మాస్టర్ సహజ్ ఇప్పుడు పెద్దబాలశిక్ష చదువుతున్నాడు. ఇంటికొచ్చాక అమ్మ ఒడిలో నీతిశతకం నేర్చుకుంటున్నాడు. సాయంత్రాలు, చందమామ రావే నేర్చుకుంటున్నాడు. ఆ తర్వాత తల్లి ఒడిలోనే తెల్లారేవరకూ ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. హోమ్‌వర్క్ బెడద లేదు. బండెడు పుస్తకాల చాకిరీ లేదు.

ఇప్పుడు మాస్టర్ సహజ్ పేరుకే ఓ ట్యాగ్‌లైన్... మాస్టర్ సహజ్.. పెద్దబాలశిక్ష.

మరి మీ పిల్లలకూ పెద్దబాలశిక్ష ఎప్పుడు నేర్పిస్తారు? సర్వేజనే... చిన్నారులకు పుస్తకాల మోత, హోమ్‌వర్క్ తప్పించే వాళ్ళంతా హేపీగా సుఖినోభవంతు. దట్సాల్.

★


విశ్వసించు-
విజయాన్ని పొందు

తెలుగు/హిందీ/
ఆంగ్లంలో లభించే
ఉచిత పుస్తకానికై
నేడే మాకు వ్రాయండి.

అబండెంట్ లైఫ్ రిసోర్సెస్
పోస్ట్ బ్యాగ్ నెం. 24,
సికింద్రాబాద్ - 500 026.

సప్తపదుల సంధానంలో
మూడు పదుల అనుభవ శాలి.... కాకతీయ

ఆకుపచ్చని తోరణం... పసుపు పచ్చని గడప... 'కాకతీయ' తెచ్చిన పెళ్ళి మండపం... 3 దశాబ్దాలుగా... 4 రాష్ట్రాల్లో.... 30 నగరాలలో.... చక్కని పెళ్లికి.... చిరకాల అనుబంధానికి... కాకతీయ మ్యారేజెస్ ప్రైవేట్ లిమిటెడ్. నేడే మీ సమీప బ్రాంచ్‌ను సందర్శించండి. మీ కలల భాగస్వామిని కలుసుకోండి.



శ్రీమతి & శ్రీ చిరంజీవి యలమంచిలి

కాకతీయ మ్యారేజెస్ ప్రై. లిమిటెడ్
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 073.
ఫోన్ : 040-2374 7777, 09396 999 999

FREE online registration & Free search

AN ISO 9001:2000 ORGANISATION
www.kaakateeya.com www.telugumarriages.com www.kannadamarriages.com www.tamilmarriages.com

www.kaakateeya.com

| | | | |
|---|---|---|---|
| అమీర్‌పేట్ | 098481 55222 | చెన్నై (అన్నానగర్) | 093839 99999 |
| కూకట్‌పల్లి | 093913 11444 | టి. నగర్ | 093400 99993 |
| ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ | 099855 47475 | తాంబరం | 093400 99993 |
| దిల్‌సుఖ్‌నగర్ | 098485 66733 | బెంగుళూరు | 093429 39345 |
| విజయవాడ | 093922 92939 | జయానగర్ | 093429 39343 |
| గుంటూరు | 098485 35375 | మైసూరు | 093429 39342 |
| తెనాలి | 098480 31931 | కోయంబత్తూరు | 093457 94668 |
| విశాఖపట్నం | 098481 63833 | సేలం | 093855 99066 |
| రాజమండ్రి | 098485 35377 | మధురై | 093603 35233 |
| కాకినాడ | 098483 37378 | వెల్లూర్ | 093449 94400 |
| ఖమ్మం | 093470 59988 | తిరుచి | 098428 01111 |
| ఒంగోలు | 098487 11223 | పాండిచ్చేరి | 098421 27777 |
| నెల్లూరు | 098481 97222 | ఈరోడ్ | 093855 99011 |
| తిరుపతి | 098485 35378 | అనంతపూర్ | 093460 09348 |
| కర్నూల్ | 093900 33815 | | |